COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 08 జూలై, 2022.

# పాల ఉత్పత్తులైన పెరుగు, లస్సీ, మజ్జిగ ప్యాకెట్స్‌పై పెంచిన జిఎస్టీని వెంటనే ఉపసంహరించుకోవాలి - సిపిఐ(యం) డిమాండ్

పాల ఉత్పత్తులైన పెరుగు, లస్సీ, మజ్జిగ పాకెట్స్ పైన 5%, పాల సేకరణకు, శీతలీకరణకు, పాల ఉత్పత్తుల తయారీకి వినియోగించే పరికరాలు, యంత్రాలపైన జి.ఎస్.టి 12% నుండి 18% పెంచాలని చేసిన నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ కోరుతుంది. వ్యవసాయం సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో రైతుల, కూలీల జీవనోపాధికి, పాడి ఆదరువుగా ఉంది. జిఎస్టీ పెంపుతో అదికూడా కుదేలవుతుంది.

జి.ఎస్.టి కౌన్సిల్ ప్రతిపాదనలను అమలుపరిస్తే సహకార పాడి డెయిరీలపై మోయలేని భారం పడుతుంది. పాల ఉత్పత్తులను వినియోగించే ప్రజలపై భారం పడే ప్రమాదం ఉంది. దీనికి తోడు పాలు సరఫరా చేసే గ్రామ పాల సొసైటీలపై ప్రభావం పడుతుంది. రైతులకు చెల్లించే పాలధరలో కోతలు విధించడం, బోనస్‌లు తగ్గించడం తప్పనిసరి అవుతుంది. ఫలితంగా పాడితో జీవిస్తున్న పేద రైతులకు భారం అవుతుంది. పాల సొసైటీలన్నీ మూతపడతాయి.

రాష్ట్ర ప్రభుత్వం కూడా జి.ఎస్.టిని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. ఇప్పటికే ఖర్చులు పెరిగిపోయి రైతులకు గిట్టుబాటు కాకుండా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లీటరుకు రూ.4 లు సబ్సిడీ ఇస్తామని ప్రకటించింది. కాని ఇవ్వడం లేదు.

పాల ఉత్పత్తులపైన, పరికరాలపైన పెంచిన జి.ఎస్.టిని ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న లీటరుకు రూ.4 లు బోనస్ రైతులందరికీ ఇవ్వాలని, 50% సబ్సిడీపై పాడి గేదెలు ఇచ్చి జీవనోపాధి కల్పించాలని సిపియం డిమాండ్ చేస్తుంది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి